విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 ● సంచిక : 42 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 23 ఫిబ్రవరి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-


## డ్వాక్రా మహిళలకు రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు రుణం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళల ఆర్థిక సహకారం కోసం 'ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మీ' పథకాన్ని మార్చి నెలలో ప్రారంభించనుంది. ఈ పథకం ద్వారా డ్వాక్రా మహిళల కుటుంబాల్లో కుమార్తెల వివాహ అవసరాలకు రుణం పొందే అవకాశం కల్పించనున్నారు. ఈ స్కీమ్ కింద రూ.10,000 నుంచి రూ.1 లక్ష వరకు రుణం తీసుకునే వెసులుబాటు ఉంటుంది. కేవలం పావలా వడ్డీతో ఈ రుణాలను పొందవచ్చని ప్రభుత్వం తెలిపింది. తీసుకున్న మొత్తాన్ని 48 వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అర్హతలు, అవసరమైన పత్రాలు ఈ పథకానికి అర్హత పొందాలంటే వివాహానికి సంబంధించిన లగ్నపత్రికతో పాటు వివాహానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, పెళ్లి ఖర్చుల అంచనాలను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైన పత్రాలు సమర్పించిన తర్వాత రుణ మంజూరు ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, పెళ్లి ఖర్చుల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో అచ్చెన్నాయుడు భేటీ



- వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమంపై సమగ్ర చర్చలు
- మైక్రో ఇరిగేషన్ నిధుల విడుదలపై విజ్ఞప్తి చేసిన మంత్రి అచ్చెన్న
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

కేంద్ర వ్యవసాయం రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం ఉదయం తిరుమలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యాంశాలపై చర్చించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమ కార్యక్రమాల అమలు, కేంద్ర పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ఇరు మంత్రులు విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు.

రాష్ట్రంలో రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, నిధులు, వివిధ పథకాల అమలుపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఆదాయవృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సాగు ఖర్చుల తగ్గింపు దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతోందని కొనియాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు మంత్రులు ఆకాంక్షించారు.

అదనపు నిధులకు విన్నపం.. కేంద్ర మంత్రి సానుకూల స్పందన

అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న మైక్రో ఇరిగేషన్ పథకానికి సంబంధించిన కేంద్ర వాటా నిధుల విడుదల అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేసిన పథకాల కింద కేంద్ర వాటాగా మొత్తం 695 కోట్లు రావలసి ఉందని తెలిపారు. ఈ నెలలో కేవలం 50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, ఇంకా ?645 కోట్లు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కేంద్ర వాటా నిధులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం మరో 400 కోట్లు

మిగతా 2వ పేజీలో..

# నయా నియంతృత్వంలో ట్రంప్



ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పొంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక,

మిగతా 2వ పేజీలో..

# సామాన్యులకు ఊరట..తగ్గనున్న వంటనూనె ధరలు?



నిత్యావసర ధరల భారంతో సతమతమవుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మార్కెట్‌లో వంటనూనెల ధరలు మరింత తగ్గేలా కీలక నిర్ణయం తీసుకుంది. క్రూడ్ పామాయిల్, సోయాబీన్ ఆయిల్,సన్‌ఫ్లవర్ ఆయిల్స్‌పై విధిస్తున్న దిగుమతి సుంకాన్ని భారీగా తగ్గించింది..

10 శాతం సుంకం తగ్గింపు.. మే 31 నుంచి అమలు

కేంద్ర ప్రభుత్వం వంటనూనెల దిగుమతి సుంకంపై 10% కోత విధించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 27.5% సుంకాన్ని 16.5% కి తగ్గించింది. ఈ నూతన ధరల తగ్గింపు నిర్ణయం మే 31 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల నేపథ్యంలో దేశీయంగా వినియోగదారులపై భారం పడకుండా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.

**ఈ దేశాల నుంచి దిగుమతి..**

దేశీయంగా వినియోగించే వంటనూనెల్లో 70 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. మలేషియా, ఇండోనేషియా, థాయ్‌లాండ్ నుంచి పామాయిల్ దిగుమతి అవుతోంది. బ్రెజిల్, అర్జెంటీనా, రష్యా, ఉక్రెయిన్ నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం.కాగా, క్రూడ్, రిఫైన్ వంటనూనెలపై సెప్టెంబరు 2024లో కస్టమ్స్ సుంకాన్ని 20 శాతానికి కేంద్ర ప్రభుత్వం పెంచింది.

# ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, నటిగా నివేతా థామస్

70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ ప్రదానోత్సవం కేరళలోని కొచ్చి వేదికగా వైభవంగా జరిగింది. దక్షిణాది చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డును అందుకున్నారు. ఇది ఆయన కెరీర్‌లో ఏడవ ఫిల్మ్ ఫేర్ అవార్డు కావడం విశేషం. దీంతో మెగాస్టార్ చిరంజీవి పేరిట ఉన్న దీర్ఘకాల రికార్డును అల్లు అర్జున్ సమం చేశారు. 35: చిన్న కథ కాదు' చిత్రానికి నివేతా థామస్ ఉత్తమ నటి అవార్డును సొంతం చేసుకుంది. ఈసారి 'పుష్ప 2' ఎక్కువ అవార్డులను దక్కించుకొని ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

ముఖ్య అవార్డులు (తెలుగు విభాగం)

- ఉత్తమ చిత్రం: పుష్ప 2
- ఉత్తమ దర్శకుడు: సుకుమార్ (పుష్ప 2)
- ఉత్తమ మ్యూజిక్ ఆల్బమ్: పుష్ప 2
- ఉత్తమ సహాయ నటుడు: అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ఎూణ)
- ఉత్తమ సహాయ నటి: అంజలి (గ్యాంగ్ ఆఫ్ గోదావరి)
- ఉత్తమ పరిచయ దర్శకుడు: యదు వంశీ (కమిటీ కుర్రోళ్లు)
- ఉత్తమ పరిచయ నటి: నయన్ సారిక (గం గం గణేశా)
- ఉత్తమ సాహిత్యం: "చుట్టమల్లే చుట్టేస్తోంది" (దేవర)
- ఉత్తమ గాయకుడు: శ్రీకృష్ణ (కుర్చీ మడతపెట్టె -- గుంటూరు కారం)

మిగతా 2వ పేజీలో..





# పగలు ఎండ, రాత్రి చలి గాలులు మధ్యలో వర్షాలు!



తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం అనూహ్యంగా మారుతూ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రాత్రివేళల్లో చలిగాలులు వీస్తుండగా, పగలు మాత్రం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. సాధారణంగా మార్చి--ఏప్రిల్‌లో కనిపించే వేడి ఫిబ్రవరిలోనే ప్రారంభమవడంతో ప్రజలు ఉక్కపోతను అనుభవిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ, కర్నూలు వంటి ప్రాంతాల్లో తాజాగా 37 డిగ్రీల


మిగతా 2వ పేజీలో..

# శ్రీశైలంలో అగ్ని ప్రమాదం, భక్తులకు తప్పిన పెను ప్రమాదం

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. యాత్రికులు బస చేస్తున్న వీఐపీ కాటేజీలో అగ్నిప్రమాదం సంభవించడం కలకలం రేపింది. అప్రమత్తమైన భక్తులు వెంటనే గది నుంచి బయటకు రావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. వివరాల ప్రకారం, కాటేజీలోని గదిలో అమర్చిన ఎయిర్ కండిషనర్‌లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా పొగతో పాటు మంటలు చెలరేగాయి. గదిలో ఉన్న భక్తులు పరిస్థితిని గమనించి భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. వారి అరుపులు విని ఇతర గదుల్లో ఉన్న యాత్రికులు కూడా అప్రమత్తమై భవనం నుంచి బయటకు వచ్చారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది


మిగతా 2వ పేజీలో..



# 9వ తరగతి విద్యార్థులకు యువ శాస్త్రవేత్తల కార్యక్రమం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) 'యువిక 2026 -- యువ శాస్త్రవేత్తల కార్యక్రమ్' కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సైన్స్‌తో పాటు అంతరిక్ష సాంకేతికత, దాని అనువర్తనాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అభ్యర్థులను ఆన్‌లైన్ క్విజ్ ద్వారా పరీక్షించనున్నారు. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 31, 2026 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. 2026

మిగతా 2వ పేజీలో..



# పగలు ఎండ, రాత్రి చలి గాలులు మధ్యలో వర్షాలు!

**మొదటి పేజి తరువాయి..**

సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా పలు జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

వేసవి ముందే వర్ష సూచన

వేసవి పూర్తిగా ప్రారంభం కాకముందే వర్షాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నేటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచన కూడా ఉంది.

**రైతులు, ప్రజలకు హెచ్చరిక**

వాతావరణ మార్పుల కారణంగా వ్యవసాయం, ప్రజారోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతులు పంటలకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు ఎండ తీవ్రత నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో అచ్చెన్నాయుడు భేటీ

**మొదటి పేజి తరువాయి..**

సెంట్రల్ షేర్ నిధులు విడుదల చేయవలసిందిగా కోరారు. ఈ నిధులను ఆర్కేవి వై,పి డి ఎం సి పథకం ద్వారా మంజూరు చేయాలని మంత్రి అచ్చెన్న కోరారు. మైక్రో ఇరిగేషన్ విస్తరణ ద్వారా నీటి వనరుల సమర్థ వినియోగం, సాగు వ్యయాల తగ్గింపు, రైతుల ఆదాయవృద్ధి సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు, త్వరితగతిన నిధుల విడుదలకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# నయా నియంతృత్వంలో ట్రంప్

**మొదటి పేజి తరువాయి..**

ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, నటిగా నివేతా థామస్

**మొదటి పేజి తరువాయి..**

ఉత్తమ గాయని: శిల్పా రావు (చుట్టమల్లే చుట్టేస్తోంది)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: నితిన్ జిహానీ (కల్కి 2898-ఏడీ), రామకృష్ణ ఉ మోనిక (పుష్ప 2)
ఉత్తమ కొరియోగ్రాఫర్: శేఖర్ మాస్టర్ (కుర్చీ మడతపెట్టి)
క్రిటిక్స్ అవార్డులు
ఉత్తమ చిత్రం (క్రిటిక్స్): లక్కీ భాస్కర్
ఉత్తమ నటుడు (క్రిటిక్స్): తేజ సజ్జా
ఉత్తమ నటి (క్రిటిక్స్): కాజల్ అగర్వాల్ (సత్యభామ)

# శ్రీశైలంలో అగ్ని ప్రమాదం, భక్తులకు తప్పిన పెను ప్రమాదం

**మొదటి పేజి తరువాయి..**

వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై దేవస్థానం అధికారులు విచారణకు ఆదేశించగా, షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా ఇతర కారణాలున్నాయా అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# 9వ తరగతి విద్యార్థులకు యువ శాస్త్రవేత్తల కార్యక్రమం

**మొదటి పేజి తరువాయి..**

జనవరి 1 నాటికి 9వ తరగతి చదువుతున్న భారతీయ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ఎంపిక విధానం ఉ వెయిటేజీ వివరాలు

యువికా ఎంపికలో వివిధ అంశాలకు వెయిటేజీ కేటాయించారు.

**8వ తరగతి వార్షిక పరీక్ష మార్కులకు 50% వెయిటేజీ**

ఆన్‌లైన్ క్విజ్ పనితీరు -- 10%
సైన్స్ ఫెయిర్లు, సహ-పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనడం -- 2% నుంచి 10%
ఒలింపియాడ్‌లు, క్రీడలు, చీజజ/చీూా, స్కౌట్స్ ఉ గైడ్స్‌లో పాల్గొన్న వారికి అదనపు మార్కులు
గ్రామీణ/పంచాయతీ పాఠశాల విద్యార్థులకు 15% ప్రత్యేక వెయిటేజీ
ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం నుంచి కనీస ప్రాతినిధ్యం ఉండేలా ఄూ=ూ అవకాశం కల్పిస్తుంది. ూఱజువీ రంగాల్లో కెరీర్ చేయాలనుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు.

ISRO యువిక 2026 ముఖ్యమైన తేదీలు
రిజిస్ట్రేషన్ ప్రారంభం: ఫిబ్రవరి 27, 2026
రిజిస్ట్రేషన్ ముగింపు: మార్చి 31, 2026
మొదటి ఎంపిక జాబితా: ఏప్రిల్ 13, 2026
రెండవ నిర్ధారణ జాబితా: ఏప్రిల్ 20, 2026
యువిక కార్యక్రమం: మే 11 నుంచి 22, 2026



# కరీంనగర్ మేయర్‌కు ఘన సన్మానం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 22,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్‌గా కొలకాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, అలాగే 49వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నం లక్ష్మీ--ప్రకాశ్ ఎన్నికైన సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం శనివారం ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది.

కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నూతన ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నాయకులను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, గౌరవ సలహాదారు వేమునూరి కనుక చారి, ఉపాధ్యక్షులు శానగొండ నరేష్, అధికార ప్రతినిధి గోగులకొండ శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కరుణకంటి లక్ష్మీనారాయణ చారి, గంగాధర, కొత్తపల్లి, రామడుగు, చొప్పదండి మండలాల కన్వీనర్ దుంపటిపల్లి మురళి చారి, చొప్పదండి ప్రధాన కార్యదర్శి ఉదారం కనుక చారి, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి మేడిచెల్మి లక్ష్మయ్య చారి, విశ్రాంత ఉపాధ్యాయులు పెద్దపల్లి లక్ష్మయ్య చారి, బొంపెల్లి లక్ష్మీనారాయణ చారి, బొంపెల్లి దినేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మండల గౌడ కుల యువజన విభాగం కమిటీ ఎన్నిక

- **మండల యువజన విభాగం అధ్యక్షునిగా నాగుల రాజశేఖర్ గౌడ్, ఏకగ్రీవం.**
- **శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,ఆశయాలకు అనుగుణంగా.**

**పెగడపల్లి ఫిబ్రవరి 22 (చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాల గౌడ కుల యువకులు మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. యువజన విభాగం నూతన పాలకవర్గాన్ని అభినందించిన పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర.రాములు గౌడ్, బాలుసాని శ్రీనివాస్ గౌడ్. యువజన విభాగం అధ్యక్షుడిగా నాగుల.రాజశేఖర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల రాజశేఖర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా బత్తిని చంద్రశేఖర్ గౌడ్,బోమ్మగొని జితేందర్ గౌడ్,బాలుసాని ప్రశాంత్ గౌడ్,రంగు ప్రభాకర్ గౌడ్, క్యాషియర్ గా గర్వంద సతీష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి జాగిరి వెంకటరమణ గౌడ్,కార్యనిర్వాహ సభ్యులు తీగల వేణు గౌడ్,రంగు సాగర్ గౌడ్,గర్వందుల శేఖర్ గౌడ్, నేరెళ్ల మహేందర్ గౌడు, గర్వందుల రమేష్ గౌడ్,ముంజ మహిపాల్ గౌడ్, పూదరి మునీందర్ గౌడ్,నాగుల సాగర్ గౌడ్, కాసరపు గంగయ్య గౌడ్,ఉయ్యాల గణేష్ గౌడ్,భీమన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కూతలేరు వంక రక్షించండి





**నార్వల, ఫిబ్రవరి 22,(చట్టం) న్యూస్ :** నార్వల నడిబొడ్డున ఉన్న కూతలేరు వంక దుర్గంధ భరితంగా మారింది. మొత్తం ముళ్ల కంపతో పూడిక నిండిపోయి దోమలు, ఈగలు, విష సర్పాలతో అస్తవ్యస్తంగా తయారైయింది. గతంలో ఈ వంకకు ప్రభుత్వం 46 లక్షలు రూపాయలు కేటాయించి పనులు చేయించిన ఫలితం లేకుండా పోయింది. దీంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది. ఇదే అదునుగా పలు రాజకీయ పార్టీల నాయకులు తీసుకొని కూతలేరుకి ఇరువైపులా ఆక్రమణకు పాల్పడుతున్నారు. కూతలేరు పురవాహక ప్రాంతాన్ని పరిశుభ్రం చేయిస్తామని హామీలు ఇచ్చిన నాయకులు ఇచ్చిన హామీలను విస్మరించారు. దీంతో కూతలేరు మొత్తం ఆక్రమణలకు పరిమితం అయిపోయింది. రోజు రోజుకూ కూతలేరు వంక కుంచించుకుపోతోంది. నార్వల నడిబొడ్డున ఉన్న కూతేలేరు వంక ను రోజు అధికారులు చూస్తూ వెళుతున్నా కూతలేరు గోడు పట్టించుకున్న పాపాన పోలేదు. కూతలేరు దుర్గంధ భరితంగా మారడంతో ఈగలు దోమలు , విష సరప్పాలు వ్యాప్తి చెంది ప్రజాఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారింది. కూతలేరు పరివాహక ప్రాంతాల ప్రజలు దుర్వాసనకు, ఈగలు, దోమలు విష సరప్పాల బారిని పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఇప్పటికైనా కూతలేరు ఆక్రమణలను అడ్డుకొని కూతలేరు పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు

-----------

# అంతర్జాతీయ కరాటేలో స్వర్ణం సాధించిన దావు హార్దిక్.




**హార్దిక్ ను ఘనంగా సన్మానించిన సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి.**

**పెగడపల్లి, ఫిబ్రవరి 22 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన దావు హర్తీక్ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాడు. ఇటీవల హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఘనత సాధించి గ్రామానికి తిరిగి వచ్చిన హర్థిక్ ను మద్దులపల్లి సర్పంచ్ వెల్మ బలరాంరెడ్డి,ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హర్థిక్ చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి తన గ్రామానికి జిల్లాకు గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు. కటోర శ్రమ క్రమశిక్షణ ఉంటే క్రీడల్లో ఉన్నత శిఖరాలకు అధిరోహించ వచ్చుని ఆయన పేర్కొన్నారు. హార్దిక్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంట తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి. వార్డు సభ్యులు గనవేని రాజేశం, దావు రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రజక సంగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

**250 మందికి ఉచితంగా బిపి షుగర్ గుండె పరీక్షలు**



**పెగడపెల్లి ఫిబ్రవరి 22 ( చట్టం న్యూస్ ):** శ్రీ రామాంజనేయ రజక సహకార సంఘం నామాపూర్ ఆధ్వర్యంలో ఆర్ జి హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హరిత , కరీంనగర్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎడవెల్లి రమేష్, వీరాచారి, సురేందరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. 250 కి ఉచితంగా బిపి షుగర్ గుండె పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు కార్యక్రమంలో సర్పంచ్ రజిత-రమనాకర్,ఉప సర్పంచ్ విష్ణు, ఆలయ ఛైర్మెన్ వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ సంతోష్, వెంకటరమణ,ఆలయ పంతులు పాల్గొన్నారు ఆలయ చైర్మన్ డాక్టర్ ని ఘనంగా సన్మానించారు సంఘం సభ్యులు జనార్దన్, శ్రీకాంత్, కొండయ్య,అధ్యక్షులు కుమార రాగళ్ల,పాల్గొన్నారు.

# రేపు(సోమవారం) యథావిధిగా ప్రజావాణి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల / ఫిబ్రవరి -22, (చట్టం బ్యూరో) :** ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సారథి సారధ్యంలో రజక భేరి

- బి, సి, వర్గాల అభివృద్ధి కి సుమారు. రూ.52వేల కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది
- రజకుల అభివృద్ధికి సుమారు. రూ.100కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- రజకులు అభివృద్ధి కి నీ గొంతునవుతాను
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి




**నూజివీడు/ఏలూరు :ఫిబ్రవరి:22 :** నూజివీడు పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి ఆధ్వర్యంలో నిర్వహించిన రజక ఆత్మీయ మహా సభకు ముఖ్యఅతిథిగా మంత్రి వర్యులు కొలుసు పార్ధసారధి పాల్గొన్నారు. మొదటిగా వెలమ పేటలో రజక కమ్యూనిటీ హాలు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రివర్యులు భారీ సంఖ్యలో బైక్ పై ర్యాలీ గా వచ్చిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన రజక నాయకులు. అనంతరం సభను ఉద్దేశించి రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి. మాట్లాడుతూ ముఖ్యంగా రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించుటకు ఈ సభ ఏర్పాటు చేశామని అన్నారు. మనిషి పుట్టుక నుండి చనిపోయే వరకు రజకులు సేవ మరువలేము అన్నారు. కులవృత్తులు లేకుండా సమాజం లేదు అన్నారు. తర,తరాల నుండి వస్తున్న కుల వృత్తి చెమట ఊడ్చి బట్టలు ఉతికే జాతి రజక జాతి దాన్ని మరువకూడదన్నారు. బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కి కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, అన్నారు. రజక గౌరవృత్తికి రూ.15 వేలు, లాండ్రీ షాప్స్ కి 200 విద్యుత్ రాయితీ, గౌడ జాతికి 30 శాతం లిక్కర్ షాపు లో రాయితీ కేటాయించిన కూటమి పార్టీ అన్నారు. గతంలో 47 లక్షల మందికి అమ్మఒడి ఇస్తే, కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చామన్నారు. గతంలో ఒక్క పరిశ్రమ కూడా నిర్మించలేదు, కానీ కూటమి ప్రభుత్వంలో బహుళ జాతి పరిశ్రమలు స్థాపించి సుమారు.8 లక్షల ఉద్యోగాలు నియమించామన్నారు.బ్యాంకులను ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సుమారు.17 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమించిన కూటమి ప్రభుత్వం అన్నారు. బి, సి, వర్గాలు పారిశ్రామికంగా ఎదగడానికి నా వంతు సహాయ సహకారం అందిస్తామన్నారు. రజకులను ఎస్, సి, జాబితాలో చేర్చమని పార్లమెంటుకు పంపిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. సాంకేతికను జోడించి వస్త్రలు శుభ్రపరిసే యంత్రాలు కొనుగోలుకు బ్యాంకుల ఋణాలు ఇప్పించడానికి నా వంతు కృషి సహాయ సహకారం అందిస్తామన్నారు.

రజకులకు సుమారు. రూ.100 కోట్లు కేటాయించి రజకులు ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చిన కూటమి ప్రభుత్వం అన్నారు. రజకులు చెరువుల అభివృద్ధి కి వాటి హక్కులను రజకులకు చెందేలా నావంతు కృషి చేస్తామన్నారు. మొట్టమొదటిగా శాసన మండలి కి పంపిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. బి, సి,లకు వెన్నుముక తెలుగుదేశం పార్టీ అన్నారు. నూజివీడు పట్టణంలో మొట్టమొదటిగా రజక కమ్యూనిటీ హాలు నిర్మించనున్న కూటమి ప్రభుత్వం. రజకుల ఎన్నో ఏళ్ల కళ అయిన షెడ్యూల్ కులములో చేర్చడానికి నా వంతు కృషి చేస్తామన్నారు. ముఖ్య సమస్యల్లో ఒకటైన ధోబి గాడ్స్ విద్యుత్ బిల్లులు రాయితీ కల్పించడానికి, జీవో నెంబర్ 111 అమలు చేయడానికి నావంతు కృషి చేస్తామన్నారు. దోబీగార్డులు ఇచ్చే విద్యుత్ రాయితీ అమలకు కృషి చేస్తామన్నారు.

మరియు చట్టసభల్లో దామాస ప్రకారం స్థానం కల్పించడానికి నా వంతు కృషి చేస్తామన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో పంచాయతీ ప్రెసిడెంట్ మరియు జెడ్పిటిసి స్థానాల్లో తగిన గౌరవం ఇచ్చి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. రజకుల అవగాహన సదస్సు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నెలకొక మీటింగ్ జరగవలసి ఉండగా గత పది సంవత్సరాల నుంచి జరగడం లేదని ఇకనుంచి అయినా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలియజేసారు. రజకులకు కేటాయించే పంచాయతీ చెరువులు మరియు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాడానికి కంకణం కడతానని తెలిపారు. మీ సమస్యలను త్వరలో ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు. అనంతరం రజకులకు ఇస్త్రీ పెట్టెలు అందజేశారు. ఈ సభకు పార్లమెంటు స్థాయి రజకులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సుమారు పదివేల మంది రజక సోదరులు ఈ సభకు పాల్గొనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు డి, రామారావు, కూటమి నాయకులు, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

-----------

# హైదరాబాద్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్

- హాతిరాం బావాజీ జీవిత చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ ఘనంగా...
- పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్లాల్..





**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (చట్టం) :** సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు హతిరాం బావాజీ జీవిత చరిత్రలను ప్రతిబింబించే పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, పండితులు, సామాజిక కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు ఆధ్యాత్మికతతో కూడిన సమాజ నిర్మాణంలో మహనీయుల పాత్రను విశదీకరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్లాల్ తన ప్రసంగంలో బంజారా జాతి ఆధ్యాత్మిక సంప్రదాయాల గొప్పతనాన్ని గుర్తుచేశారు. "మన భాషలో 'రామ్ రామ్' అనేది కేవలం అభివాదం కాదు, అది ఒక ఆధ్యాత్మిక శక్తి. 54-54, 108 నామస్మరణలతో కూడిన పూజా విధానం మన బంజారా జాతి ప్రత్యేకత" అని ఆయన తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ గారు గోసంరక్షణ, జీవహింసకు దూరంగా సత్మార్గంలో నడవాలని బోధించారని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, దాహంతో ఉన్నవారికి నీరు అందించడం, దారి తెలియనివారికి మార్గం చూపించడం వంటి మానవీయ విలువలను ఆయన జీవితాంతం ఆచరించారని వివరించారు.

ఆ రోజుల్లో ఆవుల నుంచి సేకరించిన నెయ్యితో పూజలు, ప్రసాదాలు తయారు చేసేవారని, నేటికీ ప్రధాన దేవాలయాలలో అదే సంప్రదాయం కొనసాగుతోందని చెప్పారు. పాలు, పెరుగు, నెయ్యి, బెల్లంతో తయారుచేసే ప్రసాదాలు ఆరోగ్యకరమైనవని, ప్రస్తుతం బెల్లం స్థానంలో చక్కెర వినియోగం పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వీకులు సత్మార్గ ఆహార విధానాలను అనుసరించడం వల్ల ఆరోగ్యవంతులుగా జీవించారని గుర్తుచేశారు. చూర్మో, లాప్సి వంటి ప్రసాదాలు బంజారా జాతి ప్రత్యేకతగా ఉండి, ఇవే ఆచారాలు తిరుపతి వంటి ప్రముఖ దేవాలయాల్లో కూడా అనుసరించ బడుతున్నాయని ఆయన తెలిపారు. మహనీయుల ఆచారాలు, ఆదర్శాల ఆధారంగానే నేటి పూజా విధానాలు రూపుదిద్దుకున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశారదన్ మహరాజ్, ప్రొఫెసర్ రాజు, సునీత బాలాజీ రాథోడ్, అలాగే రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ (కమర్షియల్ టాక్స్) పాను గోతు భీమ్లా నాయక్ పాల్గొని మహనీయుల జీవిత సందేశాలను కొనియాడారు.

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బస్కినాయక్ మాలునాయక్ సంఘం తరఫున మహనీయులకు నివాళులు అర్పించారు.

-----------

## ఆన్‌లైన్ మోసాల వలలో పడవద్దు ఎస్ఐ శుభశేఖర్



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 21 చట్టం ప్రతినిధి :** ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకుని వాట్సాప్ ద్వారా భారీ లాభాలు వస్తాయని నమ్మబలికి సుమారు రూ.21 లక్షలు మోసం చేసిన ఘటనపై ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ హెచ్చరించారు. సోషల్ మీడియా ఖాతా ద్వారా ఆర్థిక సహాయం పేరుతో పరిచయం ఏర్పరుచుకుని, తరువాత వ్యక్తిగత నంబర్‌కు మారి చిన్న మొత్తాలు పంపితే పెద్ద మొత్తంలో డబ్బు జమ చేస్తానని నమ్మబలికినట్లు తెలిపారు. ప్రారంభంలో తక్కువ మొత్తాలు పంపించి నమ్మకం కల్పించి, అనంతరం పలుమార్లు డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు వెల్లడించారు.

బంధువుల సూచనతో మోసపోయిన విషయం గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అపరిచితుల మాటలకు లోనుకాకుండా, ఎవరైనా ఆన్‌లైన్‌లో డబ్బు పంపమని కోరితే వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లావాదేవీలు జరిగితే 1930కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై శుభశేఖర్ సూచించారు.

## హెచ్ ఆర్ ట్రేడర్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్



**నార్పల ఫిబ్రవరి 22, (చట్టం) న్యూస్ :** అనంతపురం హెచ్ ఆర్ ట్రేడర్స్ ప్రారంభోత్సవ సందర్భంగా పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఖాదరవలి ఖాన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్, రామయ్య శివయ్య సాకే ఆంజనేయులు వేములపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు




## నూతన గృహ ప్రవేశానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 22,( చట్టం బ్యూరో) :**
బోయినిపల్లి మండల మర్లపేట గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గుర్రం జగన్ గౌడ్ నూతన గృహ ప్రవేశానికి హాజరై వారికి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ లెంకల సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కొంకటి శేఖర్, అక్కన్నపెల్లి కర్ణాకర్, కమల్ గౌడ్ కన్నం సాగర్ తొంటి మధు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 22,( చట్టం బ్యూరో) ;** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం కరీంనగర్ నగరంలోని కొత్తపల్లి లోని 17వ డివిజన్ కు చెందిన సిరిపురం స్వప్న మురళి కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని స్వయంగా వెళ్లి 10,016/-రూలు ఆడబిడ్డ కట్నం కింద నగదు ను 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్ అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పలువురు ప్రజలతో శభాష్ అని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం

### వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 22,( చట్టం బ్యూరో) ;** కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాలలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వార్డు సభ్యులను కలిసి వార్డు సభ్యుల సంక్షేమమే సంఘం లక్ష్యం అని తెలిపారు.త్వరలో రాష్ట్ర వ్యాపితంగా కమిటీలు వేసి వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ముందు ఉండి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల నాగుల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 22,( చట్టం బ్యూరో) :** భూమి కలిగి ఉన్న ప్రతి రైతు, భూమి కి ఆధార్ లింక్ చేసుకోవాలి, పీఎం కిసాన్,బ్యాంక్ రుణాలు, ఇతర ప్రభుత్వ అన్ని రకాల పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి గా చేసుకోవాలని కొత్తపల్లి మండల రైతులకు మండల వ్యవసాయ అధికారి కోట సంతోష్ కుమార్ తెలియ జేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ రైతు వేదికలలోూజూ దగ్గర కానీ, మీ సేవ సెంటర్ లో కానీ ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ తో ూూ (3) చెప్పడం ద్వారా పూర్తి అవుతుందని తెలిపారు. కావున భూమి ఉన్న ప్రతి రైతులు అందరూ ప్రభుత్వ పథకాలు రావడానికి అందరూ ఈ నెల 28 తారీకు లోపల చేసుకోగలరు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు..

### సర్వదర్శనానికి 20 గంటల సమయం

తిరుమల, : తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. గురువారంతో పోలిస్తే దర్శన సమయం 10-12 గంటల నుంచి ఒక్కసారిగా 20 గంటలకు చేరడం రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు, రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన సమయాన్ని తగ్గించే లక్ష్యంతో టీటీడీ అదనపు ఈవో ఆధ్వర్యంలో నిన్న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డేటా ఆధారిత వ్యూహంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రేమ పెళ్లి ముందు అలర్ట్, పేరెంట్స్‌కు మెసేజ్ తప్పదు!



గుజరాత్ ప్రభుత్వం వివాహ నమోదు ప్రక్రియలో కీలక మార్పులకు సిద్ధమవుతోంది. ఇకపై పెళ్లి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకునే జంటలు తమ వివాహం గురించి తల్లిదండ్రులకు సమాచారం ఉందని ప్రకటించాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే, దొంగచాటుగా జరిగే వివాహాలపై నియంత్రణ సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

కొత్త నిబంధనల ప్రకారం వధూవరులు దరఖాస్తు సమర్పించిన 10 రోజుల్లోపే రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి వారి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు ూమీ, వాట్సాప్ సందేశాలు పంపబడతాయి. పెళ్లి ఆహ్వాన పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు వివరాలు వంటి పత్రాలను కూడా సమర్పించాల్సి ఉంటుంది.
ఇప్పటివరకు దరఖాస్తు చేసిన వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తయ్యేది. కానీ ప్రతిపాదిత మార్పుల ప్రకారం సర్టిఫికేట్ జారీకి కనీసం 30 రోజుల గడువు తప్పనిసరి. ఈ సమయంలో వివాహానికి సంబంధించిన ఫోటోలు, సాక్షుల వివరాలు ప్రభుత్వ పోర్టల్‌లో అప్లోడ్ చేయబడతాయి. దీని ద్వారా ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వస్తోంది.

తల్లిదండ్రుల భావాలను గౌరవించడం, మోసపూరిత వివాహాలను అరికట్టడం ఈ నిర్ణయం వెనుక ఉద్దేశమని గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. అయితే ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు తల్లిదండ్రులు స్వాగతిస్తుండగా, యువత మాత్రం వ్యక్తిగత స్వేచ్ఛపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనపై ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగుతోంది.

# పాకిస్థాన్ మాయలో పడి నవ్వులపాలయ్యాం

### బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాజీ అధికారి ఆవేదన!




టీ20 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంపై ఆ దేశ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ మాటలు నమ్మి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చారిత్రాత్మక తప్పిదం చేసిందని సీనియర్ క్రికెటర్లు అంటున్నారు. దాని వల్ల జట్టు 2026 టీ20 ప్రపంచకప్ ఆడే అవకాశాన్ని చేజార్చుకుందని బీసీబీ మాజీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అస్రాఫుల్ హక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వేసిన పన్నాగంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ అమీనుల్ ఇస్లామ్ చిక్కుకున్నారని సయ్యద్ అస్రాఫుల్ హక్ ఆరోపించారు. "పీసీబీ ఛైర్మన్ నఖ్వీ మాయమాటలకు మా బోర్డు చీఫ్ అమీనుల్ ప్రభావితమయ్యారు. అమీనుల్ అమాయకత్వం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు, కానీ ఫలితంగా మనం ప్రపంచకప్‌కు దూరమయ్యాం" అని సయ్యద్ విమర్శించారు. గతంలో జగన్మోహన్ దాల్మియా హయాంలో బంగ్లాదేశ్ క్రికెట్‌కు భారత్ నుంచి ఎంతో గౌరవం, మద్దతు లభించేవని ఆయన గుర్తు చేశారు. భారత క్రికెట్ బోర్డుతో సత్సంబంధాలు అవసరమని, కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాలు భారత్‌కు వ్యతిరేకంగా ఉండటం వల్ల మనం నవ్వులపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్‌లో భద్రతా సమస్యలు ఉన్నాయన్న సాకుతో మ్యాచులను శ్రీలంకకు మార్చాలని కోరడం సరైన కారణం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో తమ జట్టుకు భద్రతా పరమైన ముప్పు ఉందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. తమ మ్యాచులను తటస్థ వేదిక అయిన శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీని కోరింది. అయితే, భారత్‌లో భద్రతా ప్రమాణాలు అత్యున్నతంగా ఉన్నాయని గుర్తించిన ఐసీసీ, బంగ్లాదేశ్ కోరికను తిరస్కరించింది. దీంతో బంగ్లాదేశ్ ఈ మెగా టోర్నీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకుంది. బంగ్లాదేశ్ తప్పుకోవడంతో ఆ జట్టు స్థానాన్ని ఐసీసీ స్కాట్లాండ్‌కు కేటాయించింది. మరోవైపు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో చర్చల అనంతరం, టోర్నీ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌పై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు లేదా ఆంక్షలు విధించబోమని ఐసీసీ ప్రకటించింది. పాకిస్థాన్ జిత్తులకు బంగ్లాదేశ్ చిత్తయ్యిందని, క్రికెట్ పరిపాలనలో దౌత్యపరమైన వైఫల్యం వల్ల ఆటగాళ్లు, అభిమానులు భారీ మూల్యం చెల్లించుకున్నారని సయ్యద్ అస్రాఫుల్ హక్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# నామినీ లేని బ్యాంకు ఖాతా డబ్బు ఎలా క్లెయిమ్ చేయాలి?




తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులు మరణించిన తర్వాత, వారి బ్యాంకు ఖాతాలో నామినీ లేకపోతే డబ్బు పొందడం కొంచెం చట్టపరమైన ప్రక్రియతో కూడి ఉంటుంది. అయితే సరైన పత్రాలు సమర్పిస్తే వారసులు సులభంగా క్లెయిమ్ చేసుకోవచ్చు. మొదటిగా, ఖాతాదారుడి మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరి. దీనితో పాటు బ్యాంకు ఖాతా వివరాలు (పాస్‌బుక్, చెక్ బుక్ లేదా ఖాతా నంబర్) సమర్పించాలి.
మీరు చట్టపరమైన వారసుడని నిరూపించడానికి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ లేదా వారస ధృవీకరణ పత్రం అవసరం. ఇది తహసీల్దార్ లేదా సంబంధిత అధికారుల ద్వారా పొందవచ్చు. కొన్నిసార్లు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కూడా సరిపోతుంది. బ్యాంకు సంబంధిత క్లెయిమ్ ఫారమ్ అందిస్తుంది. దానిని పూరించి అవసరమైన పత్రాలతో పాటు సమర్పించాలి. కొన్ని సందర్భాల్లో బ్యాంకు అఫిడవిట్ లేదా ఇన్డెమ్నిటీ బాండ్ కోరవచ్చు, ముఖ్యంగా పెద్ద మొత్తాల విషయంలో.

### బహుళ వారసులు ఉన్నప్పుడు

ఒకటి కంటే ఎక్కువ వారసులు ఉంటే, అందరూ కలిసి దరఖాస్తు చేయాలి. లేకపోతే, ఒకరికి అధికారం ఇవ్వాలంటే నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (చీూజ) లేదా పవర్ ఆఫ్ అటార్నీ సమర్పించాలి. వారసుల మధ్య వివాదాలు ఉంటే, బ్యాంకు డబ్బును విడుదల చేయడానికి సక్సెషన్ సర్టిఫికేట్ లేదా కోర్టు ఉత్తర్వులు కోరవచ్చు. అందువల్ల కుటుంబ సభ్యుల మధ్య ఒప్పందం ఉండటం ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

# పిల్లల భవిష్యత్తుకు LIC జీవన్ తరుణ్ భరోసా

నేటి తల్లిదండ్రులకు పిల్లల నాణ్యమైన విద్య, భద్రతతో కూడిన భవిష్యత్తు ప్రధాన లక్ష్యం. అయితే పెరుగుతున్న విద్యా ఖర్చులు తల్లిదండ్రులకు ఆర్థిక భారం పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ా×జ అందిస్తున్న జీవన్ తరుణ్ పాలసీ పిల్లల లక్ష్యాలకు ఆర్థిక మద్దతుగా నిలుస్తోంది. ఈ పథకం నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీ కావడంతో స్టాక్ మార్కెట్ మార్పుల ప్రభావం ఉండదు. పరిమిత కాలం ప్రీమియం చెల్లించే విధంగా రూపొందించిన ఈ స్కీమ్‌లో రోజుకు సుమారు రూ.150 ఆదా చేస్తే, మెచ్యూరిటీ సమయంలో రూ.26 లక్షల వరకు నిధి పొందే అవకాశం ఉంటుంది.
విద్య ఖర్చులకు స్టేజ్ వారీగా చెల్లింపులు
పిల్లలు 20 నుంచి 24 ఏళ్ల మధ్య ఉన్నప్పుడు ప్రతి ఏడాది కొంత మొత్తాన్ని అందిస్తారు. 25 ఏళ్ల వయస్సులో మిగిలిన మొత్తాన్ని బోనస్‌తో కలిసి చెల్లిస్తారు. దీంతో ఉన్నత విద్య, వివాహం వంటి కీలక అవసరాలకు ఆర్థిక భరోసా కలుగుతుంది. ఈ పాలసీని పిల్లల వయస్సు ఒక సంవత్సరం నుంచే ప్రారంభించవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడితో పిల్లల భవిష్యత్తుకు సురక్షితమైన నిధి సృష్టించాలనుకునే తల్లిదండ్రులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.




# ఇకపైనే టీమ్ఇండియాకు సిసలైన పోటీ




టీ20 ప్రపంచ కప్‌లో అసలైన పోరుకు రంగం సిద్ధమైంది. 20 జట్లతో ప్రారంభమైన టోర్నమెంట్‌లో 8 టీమ్స్ మిగిలాయి. ఈ ఎనిమిది జట్ల మధ్య శనివారం నుంచి సూపర్ 8 పోరు షురూ కానుంది. గ్రూప్ దశలో భారత్ ఓటమి లేకుండా నాలుగు మ్యాచ్?ల్లోనూ నెగ్గి తదుపరి దశకు రెడీ అవుతోంది. అయితే ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా పాకిస్థాన్ మినహా బలమైన జట్టును ఢీ కొట్టలేదు. కానీ, ఇకపైనే టీమ్ఇండియాకు సిసలైన పోటీ ఉండనుంది. సూపర్ 8లో వెస్టిండీస్, సౌతాఫ్రికా లాంటి పటిష్ఠమైన జట్లను ఢీ కొట్టాల్సి ఉంది. మొత్తం ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి సూపర్ 8 మ్యాచ్?లు నిర్వహిస్తున్నారు. ఇందులో భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే ఒక గ్రూప్?లో ఉండగా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఇంగ్లాండ్ ఇంకో గ్రూపులో ఉన్నాయి. ఇందులో ఒక్కో గ్రూప్?లోని జట్టు మిగిలిన మూడు జట్లతో ఒక్కో మ్యాచ్ (మొత్తం 3 మ్యాచ్?లు) ఆడుతుంది. అలా మ్యాచ్?లు ముగిసేసరికి రెండు గ్రూపుల్లోని టాప్ 2 జట్లు సెమీఫైనల్?కు అర్హత సాధిస్తాయి. అక్కడ నెగ్గిన జట్లు ఫైనల్?కు చేరుకుంటాయి. ఫిబ్రవరి 22 ఆదివారం భారత్ సూపర్ 8లో తొలి మ్యాచ్ ఆడనుంది. ఇందులో సౌతాఫ్రికాను ఎదుర్కోనుంది. ఈ మ్యాచ్?కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికకానుంది. సాయంత్రం 7 గంటలకు మ్యాచ్? మొదలవుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 26 గురువారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జింబాబ్వేతో భారత్ రెండో మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత మార్చి 1 ఆదివారం వెస్టిండీస్‌తో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ పోరుకు కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్? ఆతిథ్యం ఇవ్వనుంది.అయితే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా సెమీస్?కు దూసుకెళ్లాలంటే భారత్ మూడు మ్యాచ్?ల్లోనూ నెగ్గాలి. అప్పుడు ఎలాంటి సమీకరణాలు లెక్కలేసుకోకుండా నేరుగా సెమీస్?కు వెళ్లొచ్చు. ఇక ఒక మ్యాచ్?లో ఓడిపోయి, రెండింట్లో విజయం సాధించినా అవకాశం ఉంటుంది. అప్పుడు, ఇతర జట్ల ఫలితాలు అలాగే రన్?రేట్ కీలకం అవుతుంది. రేస్?లో ఉన్న జట్లతో పాయింట్లు సమానంగా ఉంటే, మెరుగైన రన్?రేట్ కలిగిన టీమ్ ముందడుకు వేస్తుంది. అందుకే ఓటమి అంతరం ఎక్కువగా ఉండకుండా చూసుకోవడమూ ముఖ్యమే! ఒకవేళ రెండు మ్యాచ్?ల్లో ఓడిపోయి ఒకదాంట్లో నెగ్గినట్లైతే దాదాపు సెమీస్?కు దారులు మూసుకుపోతాయి. అందుకే రెండు మ్యాచ్?ల్లో విజయం తప్పనిసరి! నెట్? రన్?రేట్ మెరుగుపర్చుకుంటూ కనీసం రెండింట్లో గెలిస్తే సూర్య సేన సెమీఫైనల్?కు అర్హత సాధిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సూపర్ 8 గ్రూప్ 1లో ఉన్న జింబాబ్వే, సౌతాఫ్రికా, వెస్టిండీస్, భారత్ మధ్య ఓ ఆసక్తికర అశం ఉంది. అదేంటంటే? ఈ నాలుగు జట్లు కూడా గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్?లోనూ ఓడిపోకుండా ఇక్కడి దాకా వచ్చాయి. సౌతాఫ్రికా, వెస్టిండీస్, భారత్ మూడు జట్లు నాలుగేసి విజయాలు సాధిస్తే, జింబాబ్వే మూడింట నెగ్గింది. ఒక మ్యాచ్ రద్దైంది. అందుకే సూపర్ 8లో భారత్?కు ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ ఉండనుంది. అలాగే ఈ కీలకమైన దశకు ముందు టీమ్ఇండియా బౌలర్ మహ్మద్ సిరాజ్ గాయపడడం ఆందోళన కలిగిస్తుంది. తొలి మ్యాచ్?కు రేపటిదాకా సమయం ఉంది కాబట్టి అప్పటిలోగా అతడు కోలుకోవాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

.........

## కమ్మనైన అమ్మ భాష



అమ్మభాష కమ్మనైనది
అది ఉగ్గుపాలతో అబ్బినది
మాతృభాష కన్న మిన్న
మరింకే భాష ఉండదు

మనం ఆలోచించేది
అమ్మ భాషలోనే కదా
మన వాడుక భాష తెలుగు
తీయనైనది మన తెలుగు

తేట తేట మన తెలుగు
గుండ్రని లిపి కలిగినది
ముత్యాల్లా మెరియునది
చూడ ముచ్చటైన భాష మనది

గల గల మనం మాట్లాడేది
మన భావాలను తెలిపేది
మన సంస్కృతిని నిలిపేది
తెలుగు జాతి గర్వపడే భాష

పంచదార వంటి తీయనిది
చెరుకుగఢ లాంటి కమ్మనిది
తేనెలొలుకు తీయని భాష
తెలుగు భాష అందమైనది

తీయని తెలుగు భాషలోన
ఆంగ్లభాష కలిసి పోయెను
ఆంగ్లభాష పదాలెన్నో ఇపుడు
మాతృభాషలో ఇమిడిపోయెను

స్వచ్ఛమైన తెలుగు భాషకు
అన్య భాష తెగులు పట్టెను
తెలుగువారమంతా ఇపుడు
చైతన్యం కలిగి మెలగాలి

ఆంగ్ల మాధ్యమం మోజులో
తెలుగు కనుమరుగౌతున్నది
డిగ్రీలు చదివినా పిల్లలకు
తెలుగు భాష రాక యున్నది


పి జి చదివిన మన పిల్లలు
తెలుగు పేపర్ చదువలేరు
ఇలాగే వ్యవస్థ కొనసాగితే
తెలుగు కనుమరుగైపోవు

తెలుగు భాష అభివృద్ధి కోసం
మనం కంకణం కట్టుకోవాలి
తెలుగు భాషోద్యమమును
చేపట్టి సాగవలయును కదా

ఎందరో ప్రయత్నం చేసినా
ఎక్కడి గొంగళి అక్కడే ఉంది
రాను రాను తెలుగు భాషకు
ప్రాముఖ్యత తగ్గి పోతున్నది

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా

## ఈ రోజు జీవిస్తేనే..రేపటికి ఫలం



( Your need to Live With Tomorrowμs Maturity)

ఈ రోజు..నీవు జీవిస్తేనే
రేపటికి ఫలం.ఫలితం.
నేటి..పనుల పర్యాయం
రేపటికి దర్పణం.

నేడు..కాస్తో , కూడ పెడితేనే
రేపు..అది రెండింతలు అవుతుంది.
నేడు సంపాయించినది..నేడే
ఖర్చు చేసేస్తే..రేపటికి మళ్ళీ వెదుకులాటే.

భవిష్యత్తు ప్రణాళికతో..నేటి
కష్టాన్ని, కలిమిని కూడ బెడితే..
అది పదింతలై, పదిలంగా కూడబట్టి
కూడు పెడుతుంది. ఆదుకొంటుంది.

నిన్న గతించిన గతాన్ని
తలచుకొంటూ..కాలం గడిపితే
నేడు..నీ ముందున్న అమృత ఘడియలూ
కాలం చెల్లి పోతాయి.

నేడే..జీవితంలో చివరి రోజను కొని
పని చేస్తూ , జీవిస్తూ ఉంటే..
రేపటి పనులు కూడా..నేడే
పూర్తవుతాయి. శుభం జరుగుతుంది.

అనంత కాల గమనంలో..
ప్రతి పనిలోనూ..లాభ నష్టాలను లెక్కించక
అనుక్షణం.. ముందుకు సాగడమే
మనిషి కర్తవ్యం.. మనుగడకు ప్రాముఖ్యం.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

## తెలుగు పెదవులపై పరభాషా పదాల నాట్యం



తేనె లొలికే తేట తెలుగు భాష తెలుగు వారికి బరువై,అరువు తెచ్చుకున్న ఆంగ్లం ఆధిపత్యం చెలాయిస్తుంటే, తెలుగు భాషాభిమానుల గుండెలు రోదిస్తున్నాయి.
తెలుగు లోని తీయదనం తెలుగు గొంతులకు మింగుపడక,ఆంగ్ల పదాలను పెదవులపై పూసుకుంటూ,మైమరిచి పోతుంటే,
అర్ధవంతమైన తెలుగు భాష అతిథిలా మారి, పరభాష పరకాయ ప్రవేశం చేసింది.
తెలుగు అక్షరాల ఒయ్యారం..
తెలుగు పదాల మాధుర్యం...
తెలుగు పలుకుల్లోని ఆంతర్యం...
తెలుగు అర్థాల్లోని అంతరార్ధం...
తెలుగు భాషకు సొబగులు అద్దింది.
అలంకారాలు తెలుగు భాషా సౌందర్యానికి ప్రతీకలైతే..
తెలుగు నుడికారాలు భాషపై మమకారం కలిగిస్తుంటే,
ఛందస్సు తెలుగు భాషకు చందన లేపనాలు పూస్తుంటే తెలుగు భాషా సౌరభాలతో తెలుగు నేల పులకరించింది.
భాషల ఉద్యాన వనంలో అరుదైన తెలుగు భాషా కుసుమం వికసించింది.
కాలం తెచ్చిన పరివర్తన ఆంగ్లాన్ని అందలమెక్కించింది.
పాశ్చాత్య భాష మాతృభాషకు మరణ శాసనం రాసింది.
ఆంగ్ల వ్యామోహం తెలుగుకు తెగులు పట్టించింది.
కమ్మనైన అమ్మ భాష అక్కరకు రాకుండా పోయింది.
తెలుగు భాషా శిఖరం కూలిపోతుంటే,
తెలుగు పెదవులపై పరభాషా పదాల నాట్యం చేస్తుంటే,
తెలుగు భాషా ప్రేమికులు భగ్న హృదయంతో విలపించారు.

సుంకవల్లి సత్తిరాజు.
(సామాజిక విశ్లేషకులు,మోటివేషనల్ స్పీకర్)

## ఆరోగ్యమే-మహాభాగ్యం




పుట్టుట గిట్టుట కొరకే
బ్రతుకుట చావుట కొరకే
ఆహారం ఆరోగ్యం కొరకే
ఆహార్యం ఆనందం కొరకే!

ఆరోగ్యం కొరకనే ఆహారం
ఆరోగ్యం లేకుంటే అంతానరకం
ఆకలి రుచి ఎరుగదన్నట్లు
అనారోగ్యం సుఖపడనీయదు!

మనిషి విలువ తెలుసుకొని
మసలు కొంటె సంతోషం
మనసు లోని భావాలని
గెలిచి నడిస్తే ఆనందం!

శ్రమవోడ్చి కష్టించే ఫలితం
ఆరోగ్యం సూత్ర ధర్పణం
పైపై మెరుగుల ఆనందం
ప్రతిఫల మివ్వదు ఏదినం!

ఆరోగ్యముంటే మహాభాగ్యం
అదిలోపిస్తే కలుగులోపం
ఆహారాన్ని అశ్రద్ధ చేయకు
ఆహర్యానికి ముసుగు వేయకు!

డా.ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.

## భార్యాభర్తల బంధం!



బంధాలను మించిన బంధం
భార్యాభర్తల అనుబంధం

అది విడదీయలేని బంధం
అదే నేటి వివాహ బంధం

మనసు మనసు
కలిసిన ప్రేమ బంధం అది

ఎవరు ఏర్పరిచారో గాని
విడిపోని బంధం అది

చక్కనైన బంధం
అదే నేటి సంసార బంధం

మరచిపోలేని
మధురానుబంధం అది

కడుపున పుట్టిన బిడ్డలు
కొంతకాలానికి విడిపోతారు

కానీ కట్టుకున్న భార్య
కలకాలం నీతోనే ఉంటుంది

నీకు తోడై నీడై నిలుస్తుంది
నేనున్నానని భరోసానిస్తుంది

భద్రత కూడా కల్పిస్తుంది
కలసికష్టాలు పంచుకుంటుంది

భర్తను దైవంగా భావిస్తుంది
భర్తే దైవం అంటుంది

భర్తను ఆరాధిస్తుంది
అదే వారి అనుబంధం

భర్త కనపడకపోతే
భార్య తల్లాడిల్లుతుంది

అదే అసలైన ప్రేమ
అదే భార్యాభర్తల ప్రేమ

విడదీయలేని బంధం
అదే అసలైన ప్రేమ బంధం

రచన..సొపాటి ప్రభాకర్
సాహితీ రత్న తెలుగుతేజం
నంది అవార్డుల గ్రహీత
చరవాణి 81 84 97 44 60


## పరిపక్వత లేని యవ్వనం



మనస్సు నిండా మధురమైన ప్రేమ అనుభూతులు
నిండుగా తేనీయలు నిండిన తేనెపట్టు మనస్సు
తెలిసీ తెలియని యుక్తవయస్సులో గుమగుమలాడే గులాబీ మనస్సు
తేనెపట్టు నిండా తేనెటీగలు దాచుకున్న తేనీయలు తనివితీరా గ్రోలుతున్నట్లు ,,,,,,
మనస్సు గూడులోని ఆలోచనలు ప్రేమ మయూరాలు
కాని ఏ ఆర్థిక ఆధారంలేని, పరిపక్వతలేని యవ్వనంలో ప్రేమలు పొసగవు గదా,,,,,,
చదువులకు చెదలు తినేస్తూ నేల విడిచి సాముచేసినట్లు,,,,
ప్రేమలనే ఆకర్షణ వైఫల్యం చెంది ,,,,
మనస్సును సూదులు గుచ్చినట్లు ఆలోచనలు చెలరేగుతూ,,,,
ప్రేమించిన వ్యక్తి మోసం పదేపదే మనస్సు నిండా గిర్రున తిరుగుతూ క్రుంగదీసే మనోవ్యాకులత,,,,
ఆలోచనలు అగ్ని జ్వాలల్లా చెలరేగుతూ చంచల స్రవంతులై మనోనిబ్బరం కోల్పోతారు,,,,
లేత మనస్సులు తట్టుకోలేని చిన్న భగ్నప్రేమ జీవితాలను చిందరవందర చేస్తుంది,,,,,,
ప్రేమ ఊసులు గాలికబుర్లు, కలిసి తిరగడాలతో చదివే చదువులు గుర్తుకురాని వివర్ణమైన పుష్పం,,,,,
మనస్సు గూడు నిండా దయ్యపు ఆలోచనలు గుయ్యిమంటూ గందరగోళం,,,,,
తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకుని ప్రయోజకులు అవుతారని కావలసినన్ని డబ్బులు ఇస్తూ పట్నం పంపిస్తే,,,,,
వీళ్ళు చేసిన వెధవ పనులను ప్రేమలనే పేరు చెప్పలేక చెబితే ఆలోచించండి,,,,,
తల్లిదండ్రుల గుండెల్లో గుబులు రేపుతూ సమాజంలో తలయెత్తుకోలేని స్థితి,,,,,,
ఈ సమయంలోనే అశ్రద్ధ చేయక పిల్లల మనస్సులను ఇంకా గాయపరచక సైకాలజిస్టులతో రెండు లేక మూడు సిట్టింగులు కౌన్సెలింగ్ ఇప్పిస్తే మనస్సు తేలికపడి మామూలు స్థితికి వస్తారు,,,,,,

అపరాజిత్
సూర్యాపేట

## విశ్వతత్వం




విశ్వం అనంతం అద్భుతం
ఎన్నో గ్రహాలు మరెన్నో విశేషాలు
మన పూర్వీకులు చేశారు ఎన్నో పరిశోధనలు
కనుగొన్నారు ఎన్నో వింతలు విడ్డూరాలు
సంపాదించారు ఎన్నో నిదర్శనాలు
ఖగోళ శాస్త్రం చెబుతోంది ఎన్నో విషయాలు
అన్నింటినీ చరిత్రలో పొందుపరిచారు
చంద్రమండలానికి మానవుడు వెళ్లి
జరిపాడు పరీక్షలు
తవ్వే కొద్ది తెలుస్తున్నాయి ఎన్నెన్నో
విజ్ఞాన వినోదాలు
సృష్టి ఎలా మొదలైందో ఎవ్వరికి తెలియ నిజాలు
భూమిలో ఉన్నాయి ఎన్నెన్నో ఖనిజాలు
వాటి వల్ల మానవుడు పొందుతున్నాడు ఎన్నో ప్రయోజనాలు
తాను బ్రతకటానికి ఎన్నో యుక్తులు కుయుక్తులు
సృష్టిలో ఉన్నాయంటారు ఎన్నో అతీంద్రియ శక్తులు
వాటికి ఎన్నో నిదర్శనాలు చూపించారు మన పూర్వీకులు
సృష్టిలో ఉద్భవించాయి ఎన్నో జీవులు
ఒక్కో దానికి ఒక్కో ప్రత్యేకత ఉండటం
వాటి ప్రత్యేకత
ఒక దాని మీద ఒకటి ఆధారపడి బ్రతికే విధానం
ఆకలి అయితేనే వెతుక్కుంటాయి ఆహారం
కానీ మనిషి స్వార్థంతో కూడబెడుతూ
సాగిస్తున్నాడు జీవనం
నాశనం చేశాడు ఎన్నో అడవులు మరెన్నో
జంతుజాలాలు, పక్షి జాతులు
మనిషి ఎంతటి మేధస్సును కలిగినా
విశ్వం చెబుతుంది సమాధానం
విశ్వతత్వాన్ని తెలుసుకుంటూ ముందుకు
సాగటమే మన ముందున్న
కర్తవ్యం

పేరు:-రవీంద్రబాబు అరవా
ఊరు:-హైదరాబాద్

----------



## ‘భగవాన్ రమణుల సందేశం”



ఎందరో జ్ఞాన సంపన్నులు!
తపో నిష్ఠా గరిష్టులు ఎందరో!
పురాణ ప్రవచన కర్తలూ!
అవతార అవధూతలు!
మనది కర్మ భూమి.పుణ్య భూమి!

తొలి స్థానంలో నిలిచారు!
మహర్షి శ్రీ భగవాన్ రమణులు!
మౌనమే వారి సందేశం!
దర్శనమే భక్తులకు సమాధానం!
కరుణా దృష్టి సంశయ నివారణం!

ఎప్పుడో గాని రాని వాక్కు!
అదీ ప్రశ్నగా వచ్చు ముక్తి సాధనం!
ఎవరు నీవు? వేదాంత సారం!
దేహానివా? ఆత్మవా!

అనిత్య దేహమా? నిత్య సత్య ఆత్మయా?

ఎవరు నీవు? ప్రశ్న చిన్నదే!
జీవాత్మ,పరమాత్మ అద్వైతం!
తగులు కుంటె బంధమూ!
వదులుకుంటే మోక్షమూ!
శివ తత్వము సూక్ష్మమూ!

రచన:
బాచిరాజు సత్యనారాయణ రావు,
(బా. స .రా)

## అన్యభాషలు నేర్చినా అమ్మభాషను మరువకు




ఉగ్గుపాలతో నేర్చుకున్న
మాతృభాష అమృతం కన్నా మిన్న.
అవగాహన పెంచి అభివృద్ధికి తోడ్పడును.
ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన
ఆత్మవిశ్వాసం పెంచు
సుమతీ, వేమన శతకాలు
రామాయణ,మహాభారత గ్రంధాలు
పంచతంత్ర కథలు నైతిక విలువలు పెంచు.

నేటి సమాజాన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం
అభివృద్ధికి సోపానం
ఆంగ్ల భాష ద్వారా నేర్చుకుని
పాశ్చాత్య దేశాలతో పోటీపడడం మంచిదే.

పరభాషా వ్యామోహంలో
మాతృభాషను మరువకూడదు
మమ్మీ డాడీల పిలుపుకన్నా
అమ్మ నాన్నల పిలుపు మాధుర్యం.

అవసరమైన చోట ఆంగ్లపదం వాడండి
కానీ అమ్మపాలవంటి
అమ్మభాషను మరువక
పరభాష పోతపాలవంటిదని తెలుసుకు
యుక్తాయుక్త విచక్షణతో
భాషను ఉపయోగించి దేశాభివృద్ధికి తోడ్పడి
వసు దైకానికే ఆదర్శం కావాలి...!!

కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం

# వర్షం షాక్, రద్దైన మ్యాచ్‌తో పాక్ సెమీస్ ఆశలు డేంజర్



టీ20 ప్రపంచకప్ సూపర్-8 దశలో కీలకమైన పాకిస్థాన్-న్యూజిలాండ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఇరు జట్ల సెమీఫైనల్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. శ్రీలంకలో శనివారం జరగాల్సిన ఈ మ్యాచ్‌లో ఒక్క బంతి కూడా పడకుండానే ఆట నిలిచిపోయింది. సూపర్-8 దశకు రిజర్వ్ డే లేకపోవడంతో అంపైర్లు ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు.

కొలంబోలో చిరుజల్లుల మధ్య టాస్ నిర్వహించగా, టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే కొద్ది సేపటికే వర్షం తీవ్రరూపం దాల్చడంతో మైదానం పూర్తిగా తడిసిపోయింది. పరిస్థితులు మెరుగుపడకపోవడంతో మ్యాచ్‌ను అధికారికంగా రద్దు చేశారు. ఈ మ్యాచ్ కోసం పాక్ జట్టులో ఫఖర్ జమాన్ తిరిగి చేరగా, కివీస్ జట్టులో కెప్టెన్ మిచెల్ సాంట్నర్, లాకీ ఫెర్గూసన్, ఇష్ సోధీ తిరిగి ఎంపికయ్యారు.

ప్రస్తుతం ఒక పాయింట్‌తో ఉన్న పాకిస్థాన్ సెమీస్ ఆశలను నిలబెట్టుకోవాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లలో తప్పక గెలవాల్సి ఉంది. ఇంగ్లాండ్, శ్రీలంకలపై విజయాలు సాధిస్తే 5 పాయింట్లతో నేరుగా సెమీఫైనల్‌కు చేరుతుంది. ఒక మ్యాచ్ మాత్రమే గెలిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. రెండు మ్యాచ్‌లలోనూ ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమణ ఖాయం.

ఫిబ్రవరి 24న ఇంగ్లాండ్‌తో జరగనున్న మ్యాచ్ పాకిస్థాన్‌కు వర్చువల్ నాకౌట్‌గా మారింది. అయితే కొలంబోలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో తదుపరి మ్యాచ్‌లకు కూడా వర్షం ముప్పు ఉన్నట్లు వాతావరణ శాఖ సూచిస్తోంది.

# భార్యపై ప్రేమను చాటుకున్న నిక్ జోనస్




తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా? అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న 'ద బ్లఫ్' సినిమాలోని 'బ్లడీ మేరీ' పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి దృష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం. నల్లపూసలు, బంగారు సూత్రాలతో ఉండే ఈ పవిత్ర బంధం ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో సోనమ్ కపూర్ తన రాశి చక్రంతో కూడిన మంగళసూత్రాన్ని ఎంచుకోగా, ఆలియా భట్ తన హారంలో ఇన్ఫినిటీ గుర్తును చేర్చుకుంది. రాధికా మర్చంట్ సైతం తన మంగళసూత్రాన్ని బ్రాస్‌లెట్‌గా ధరించి ఆశ్చర్యపరిచింది. అయితే, ఇప్పుడు నిక్ జోనస్ దానిని ధరించడం ద్వారా ఒక సరికొత్త చర్చకు తెరలేపారు. పెళ్లయిన వస్తువులను, గుర్తులను కేవలం మహిళలు మాత్రమే ధరించాలా? అనే చర్చ ఎప్పటి నుంచో ఉంది. చాలామంది పురుషులు పెళ్లి ఉంగరాలను కూడా పెట్టుకోవడానికి ఇష్టపడని ఈ రోజుల్లో, నిక్ జోనస్ తన భార్య దేశపు సంప్రదాయాన్ని తన మణికట్టుపై ధరించడం విశేషం. ఇది కేవలం స్టైల్ కోసం చేసిన ప్రయత్నం కాదు, తన భార్య నమ్మకాల పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి, ప్రేమకు నిదర్శనం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమే అనే భావనను ఆయన ఈ చిన్న చర్య ద్వారా చాటిచెప్పారు. నిక్ జోనస్ ప్రభావంతో ఇప్పుడు పురుషుల మంగళసూత్ర బ్రాస్‌లెట్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని ప్రముఖ జ్యువెలరీ డిజైనర్లు చెబుతున్నారు. చాలామంది పురుషులు ఇప్పుడు తమ సంబంధాల్లో సమానత్వాన్ని కోరుకుంటున్నారని, అందుకే ఇలాంటి ఆభరణాల పట్ల ఆసక్తి చూపిస్తున్నారని 'డిఐ డిజైన్స్' ఫౌండర్ దిశా షా పేర్కొన్నారు. త్వరలోనే పురుషుల కోసం ప్రత్యేకంగా మంగళసూత్ర కలెక్షన్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆమె వెల్లడించారు. లోకమంతా టెక్నాలజీ, ఆధునికత వైపు పరుగులు తీస్తున్నా.. తమ మూలాలను, ఎదుటివారి సంస్కృతిని గౌరవించడమే నిజమైన ప్రేమ అని నిక్ జోనస్ నిరూపించారు. కేవలం సినిమా ప్రమోషన్ కోసం కాకుండా, మనసు నిండా ఉన్న ప్రేమతో ఆయన చేసిన ఈ పనికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. పెళ్లి ఉంగరాలను ఇంట్లో మర్చిపోయే భర్తల కంటే, ఇలా భార్య సంస్కృతిని సొంతం చేసుకునే నిక్ జోనస్ లాంటి భర్తలు కావాలంటూ మహిళలు కామెంట్స్ చేస్తున్నారు.


# సౌత్ ఇండస్ట్రీపై తాప్సీ షాకింగ్ కామెంట్స్


బాలీవుడ్, టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి తాప్సీ పన్ను తాజాగా దక్షిణాది చిత్ర పరిశ్రమపై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. తన కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న చేదు అనుభవాలను పంచుకున్నారు. సౌత్ సినిమాల్లో ప్యాడెడ్ బ్రా వేసుకోమని చెప్తారని తాప్సీ పన్ను. షాకింగ్ కామెంట్స్ చేసింది. షూటింగ్ సమయంలో అందరి ముందూ అలాంటి మాటలు చెప్తే ఎంత అసౌకర్యంగా ఉంటాయో ఒక అమ్మాయిగా నాకు తెలుసు అని చెప్పుకొచ్చింది తాప్సీ.

**తాప్సీ ఆవేదన**

సాంగ్ షూటింగ్ జరిగేటప్పుడూ చుట్టూ ఉండేవారు గమనిస్తూ ఉంటే చాలా అసౌకర్యంగా అనిపిస్తుందని తెలిపింది. సాంగ్స్ సమయంలోనూ బాడీ పార్ట్స్ పై ఎందుకు ఫోకస్ పెడుతారో అర్థం కావడం లేదు. బాలీవుడ్ లోనూ ఇది ఉంది.. కానీ సౌత్ లో ఎక్కువగా ఉంటుంది అని తాప్సీ సంచలన కామెంట్స్ చేసింది. దాంతో తాప్సీ చేసిన ఈ కామెంట్స్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం తాప్సీ ప్రధాన పాత్రలో నటించిన 'అస్సీ' సినిమా ఫిబ్రవరి 20న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది.



# ఫోన్‌పేలో కొత్త ఫీచర్.. పిన్ లేకుండానే యూపీఐ పేమెంట్స్!

ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే తన వినియోగదారుల కోసం సరికొత్త మరియు అత్యంత సురక్షితమైన 'బయోమెట్రిక్ అథెంటికేషన్' ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు ప్రతిసారీ యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే, తమ ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ లాక్ ఉపయోగించి సులభంగా లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ప్రాథమికంగా రూ. 5,000 వరకు చేసే పేమెంట్లకు ఈ సదుపాయం వర్తిస్తుందని సంస్థ వెల్లడించింది.

**ఎలా ఎనేబుల్ చేసుకోవాలి?**

ఈ నూతన సదుపాయాన్ని వినియోగించు కోవడానికి వినియోగదారులు తమ ఫోన్‌పే యాప్‌లో కొన్ని చిన్న మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముందుగా యాప్ ఓపెన్ చేసి ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లాలి. అక్కడ ఉన్న 'మేనేజ్ పేమెంట్స్' ఆప్షన్‌పై ట్యాప్ చేయాలి. అనంతరం అందులో కనిపించే 'బయోమెట్రిక్ పే' ఐకాన్‌పై క్లిక్ చేసి, దానిని ఎనేబుల్ చేసుకోవాలని సంస్థ సూచించింది. దీనివల్ల చిన్న చిన్న లావాదేవీలు మరింత వేగంగా మరియు సురక్షితంగా పూర్తవుతాయి.

**సాంకేతిక భద్రత మరియు సౌలభ్యం**

డిజిటల్ చెల్లింపుల రంగంలో భద్రతను పెంపొందించే ఉద్దేశంతో ఈ ఫీచర్‌ను రూపొందించారు. కేవలం పిన్‌పైనే ఆధారపడకుండా బయోమెట్రిక్ అథెంటికేషన్‌ను జత చేయడం వల్ల మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం రూ. 5,000 లోపు లావాదేవీలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించబడింది. అంతకు మించిన మొత్తానికి ఎప్పటిలాగే యూపీఐ పిన్ తప్పనిసరి అవుతుంది.




# కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!





# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.